క్లుప్తంగా

విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

జగిత్యాలరూరల్: విద్యుత్ ప్రమాదాలు తగ్గించేందుకు రైతులకు పొలంబాట పేరుతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పొలాస ట్రాన్స్‌కో ఏఏఈ సుందర్‌నాయక్ అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం హైదర్‌పల్లిలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ భద్రతపై రైతులు ఎప్పుడూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పొలాల వద్దనున్న ఇనుప బాక్స్‌లను తొలగించి ప్లాస్టిక్‌బాక్స్‌లను అమర్చుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ రంజిత్, రవిశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అవగాహనతో పాటు విద్య అవసరం



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

జగిత్యాల: సామాజిక అవగాహనతో పాటు విద్య అవసరమని అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్ఫోర్స్ విద్యాసంస్థల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక స్పృహతో పాటు కళల పట్ల అవగాహన ఉండాలని, నేటి ప్రపంచంలో ప్రతి విద్యార్థి పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మల్యాల: ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కృషి చేస్తుండడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మల్యాలలోని అంగడిబజార్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, వీరబత్తిని ప్రతాప్, ముత్యాల రాంలింగారెడ్డి, రామగిరి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న కమిటీ సభ్యులు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం మోతెలో ఇటీవల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, సోమవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజేందర్, గంగాధర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణచైతన్య, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు భారీగా తరలివచ్చారు.

ఎలగందుల ఖిలా సందర్శనలో విద్యార్థినులు

పెగడపల్లి: మండలంలోని సుద్దపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినులు స్కౌట్ అండ్ గైడ్స్‌లో భాగంగా ఆదివారం కరీంనగర్ జిల్లా ఎలగందుల ఖిలాను సందర్శించారు. పాఠశాలలో ఏడాదిగా నిర్వహిస్తున్న స్కౌట్ అండ్ గైడ్స్‌లో ప్రవేశ, ప్రథమ పూర్తి చేసుకుని ద్వితీయ సోపాన్‌లో అడుగుపెడుతున్న సందర్భంగా 40 మంది విద్యార్థినులు 'హైక్ అండ్ ట్రెక్కింగ్'లో భాగంగా స్కౌట్ అండ్ గైడ్స్ ఎలగందుల ఖిలా, దోమినార్ కార్యక్రమాలు నిర్వహించినట్లు గైడ్ క్యాప్టెన్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ పద్మజ తెలిపారు.

'డబుల్' భాగ్యం దక్కేదెప్పుడో?

- ఎనిమిదేళ్లుగా లబ్ధిదారుల ఎదురుచూపు
- కాలయాపనతో అందని డబుల్‌బెడ్‌రూం ఇళ్లు.
- ప్రభుత్వ విప్ పైనే ఆశలు



మేడిపల్లి మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లు

మేడిపల్లి: 'దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా మారింది' మేడిపల్లి మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల పరిస్థితి. మేడిపల్లిలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వారు తమకు సొంత ఇంటి భాగ్యం ఎప్పుడు కలుగుతుందోనని ఆశగా ఎదురు చూస్తున్నారు.

ఎంపిక చేసినా.. కేటాయింపు జరగలే..

మండల కేంద్రంలో సుమారు రూ.75.60 లక్షల వ్యయంతో 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టింది. మూడేళ్ల తర్వాత నిర్మాణం పూర్తయ్యాయి. గ్రామపంచాయతీలో సమావేశం నిర్వహించి డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. కానీ ఎంపిక చేసిన తర్వాత వారికి ఇళ్లు కేటాయించలేదు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులను అడిగిన ప్రతిసారీ ఏదో ఒక సాకుతో పెండింగ్‌లో ఉంచారు. దీంతో ఇళ్ల కేటాయింపు అటకెక్కింది. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడిగితే ప్రస్తుతం డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ప్రస్తావన లేదని, ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో బిజీగా ఉన్నామని అంటున్నారని వాపోతున్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల గురించి అడిగితే ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల ప్రకారమే నడుచుకుంటామని అంటున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. తొమ్మిదేళ్లుగా తమకు సొంత ఇంటి కల అందని ద్రాక్షల ఊరిస్తోందని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దయచూపి తమకు ఇళ్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

అసాంఘీక కార్యకాలపాలకు అడ్డాలుగా ..

డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిరుపయోగంగా ఉండటంతో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఇళ్ల చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి పాడుబడ్డ ఇళ్లలా మారుతున్నాయి. ఇళ్ల డోర్లు, కిటికీలు పాడైపోతున్నాయి.



డబుల్‌బెడ్‌రూం కోసం నిర్మించిన శిలాఫలకం

ఆ ఒక్కరే సమస్య!

లబ్ధిదారుల ఎంపిక సమయంలో 16 మందిని డ్రా పద్ధతిలో ఎంపిక చేసారు. కానీ ఇళ్ల నిర్మాణం 15 మాత్రమే చేపట్టారు. ఇప్పుడున్న చర్చల్లా 16 మందిలో ఎవరో ఒకరిని అనర్హులుగా పక్కన పెడితే, అందులో మేముంటే మా పరిస్థితి ఏంటి అనేది లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వ విప్ స్పందించి ఇళ్ల కేటాయించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై హౌసింగ్ అధికారులను వివరణ కోరగా ఈ అంశం పైఅధికారుల పరిధిలో ఉందని దానిని వారే నిర్ణయిస్తారన్నారు.

అద్దె ఇంట్లో నివసిస్తున్నాం



నేను కూలీ పని చేసుకుంటు జీవనం సాగిస్తాను. తొమ్మిదేళ్ల క్రితం డబుల బెడ్‌రూంల కోసం తీసిన డ్రా పద్ధతిలో నేను ఎంపికయ్యాను. 19 ఏళ్లుగా అద్దె నివాసంలో ఉంటున్నాం. మాకు ఇల్లు రావడంతో మురిసిపోయాం. కానీ ఆ సంతోషం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. అధికారులు స్పందించి ఇల్లు కేటాయించాలి.

– ఈదుల సుజాత,మేడిపల్లి

అధికారులు పట్టించుకోవడం లేదు



ఇళ్ల కేటాయింపుపై అధికారులు, ప్రజాప్రతినిధులను అడిగి అలసిపోయాం. అడిగిన ప్రతిసారీ ఇంకా పనులు పూర్తి కాలేదన్నారు. ఇప్పుడు ఆ సర్కారు లేదు. అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దయతలచి మా అందరికి ఇళ్లను కేటాయించాలని వేడుకుంటున్నాం.

– కరుమల్ల విజయ, లబ్ధిదారు, మేడిపల్లి



కథలాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో మెయిన్ గేట్స్ వద్ద టైల్స్ పగిలిపోవడం, ఫ్లోరింగ్‌లో ఇసుక తేలడంతో వివిధ పనులకు కార్యాలయానికి వచ్చినవారు ఇబ్బందిపడుతున్నారు. పగిలిన టైల్స్ ముక్కలు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చినవారికి గుచ్చి గాయాలపాలు చేస్తుందని పలువురు వాపోతున్నారు. అధికారులు దృష్టిసారించి త్వరగా మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శంకర్,ఎంపీడీవో, కథలాపూర్ సెల్ నం.: 9281481652

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643



వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట

మెట్‌పల్లి రూరల్: వర్షాలు కురవాలని మెట్‌పల్లి మండలం కొనరావుపేటలో సోమవారం కప్పతల్లి ఆటలు ఆడారు. రోకలికి కప్పను వస్త్రంలో ఉంచి గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ కప్పతల్లి తడిసెలా బిందెలతో జలాభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మున్నూరుకాపు సంఘం నాయకులు

ధర్మపురి: మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరుసగా రెండు సార్లు అధ్యక్షుడిగా ఎన్నికైన చీపిరిశెట్టి రాజేశ్‌తో పాటు నూతన కార్యవర్గాన్ని మంత్రి చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మండలంలోని వివిధ గ్రామాల్లో పలువురు మృతి చెందగా, బాధిత కుటుంబాలను సోమవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పరామర్శించారు.

మల్లికార్జున జన్మదిన వేడుకలు

గొల్లపల్లి: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు గొల్లపల్లిలో సోమవారం రాత్రి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి అడ్లూరి, నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.



రాజేశ్‌ను అభినందిస్తున్న మంత్రి అడ్లూరి

చెన్నకేశవనాథ ఆలయంలో భక్తుల సందడి



లింగాభిషేకంలో పాల్గొన్న భక్తులు

రాయికల్: ఏకాదశి పర్వదినం సందర్భంగా పట్టణంలోని చెన్నకేశవనాథ ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మల్లాపూర్, జగిత్యాల మండలాల నుంచి భక్తులు అభిషేకాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

సహస్ర లింగాల ఆలయంలో పండ్ల పూజలు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామ శివారులోని సహస్ర లింగాల ఆలయంలో సోమవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులు పండ్ల పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపకులు నలమాసు గంగాధర్, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డుకు హద్దులు ఏర్పాటు చేయండి

జగిత్యాలటౌన్: జిల్లాకేంద్రంలోని తొమ్మిదోవార్డు వినాయకనగర్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డు కట్టవేసేలా రోడ్డుకు హద్దులు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. 30ఫీట్లు ఉన్న ధరూర్ క్యాంపు కోదండ రామాలయం నుంచి హద్దులు లేక ఆక్రమణలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్‌కు సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాలనీ కమిటీ ప్రతినిధులు పూసల చంద్రశేఖర్, ఎనుగంటి జనార్దన్, ఎ గంగారాం, కేఎస్.స్వామి ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన క్రెడాయ్ సభ్యులు

జగిత్యాల: కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు లక్ష్మణ్, గోవర్ధన్‌రెడ్డి, అరవింద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్‌లోని శ్రీ భగవాన్ సత్యానంద ఆశ్రమంలో అభివృద్ధి పనులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు సోమవారం భూమిపూజ చేశారు.అభివృద్ధి పనులకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రూ. 4 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ప్రొసీడింగ్ కాపీని నిర్వాహకులకు అందించారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డెపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబల్ల సుదర్శన్, బీజేపీ మండల అధ్యక్షుడు పంచిరి విజయ్ కుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు..

బంజార సేవా సంఘం మండల అధ్యక్షుడిగా రమేశ్‌నాయక్

ఇబ్రహీంపట్నం: ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడిగా రమేశ్ నాయక్ సోమవారం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా భూక్యా నాందేవ్‌నాయక్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్యా గోవింద్ నాయక్, ప్రధానకార్యదర్శి రమేశ్‌నాయక్, విజయ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా రవితేజ

ఇబ్రహీంపట్నం: ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా రవితేజ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా జక్కు దయాకర్, ఉపాధ్యక్షుడిగా రాజేందర్, కార్యదర్శిగా శ్రీనివాస్, సహాయకార్యదర్శులుగా నూనె శ్రీధర్, రాజేశ్, కోశాధికారిగా కిరణ్ ఎన్నికయ్యారు.

బీజేపీ మండల కమిటీ నియామకం

సారంగాపూర్: బీజేపీ మండల కమిటీని నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రెంటం జగదీష్ తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా ఏలేటి రాజేశ్వర్‌రెడ్డి, జాలపెల్లి సతీష్, బొక్కల రమేష్, గుర్రం భీమన్న, ప్రధాన కార్యదర్శులుగా కంచర్ల శివకుమార్, బాస నాగేందర్, కార్యదర్శులుగా పుట్ట అంజి , చింతల వెంకటేష్ , గోపినవేణి సంతోష్, ఏరుకొండ వెంకటేష్ , కోశాధికారి పిన్నం మల్లేశ్ నియమితులైనట్లు పేర్కొన్నారు.

పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



యువకులతో ఎస్సై శ్రీధర్‌రెడ్డి



విజేతలకు బహుమతి ఇస్తున్న మాజీ జైపీపీ

మేడిపల్లి: మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం మేడిపల్లి మండల కేంద్రంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలకు మేడిపల్లి ఎస్సై శ్రీధర్‌రెడ్డి బహుమతులు అందించారు. ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనభరిచిన క్రీడాకారులను కోరుట్ల సర్కిల్ లెవెల్ లో ఆడిస్తామని తెలిపారు.

వెల్గటూర్: క్రీడలతో శారీరక ధారుఢ్యం, మానసికోల్లాసం కలుగుతుందని ఎస్సై ఉమాసాగర్ అన్నారు. సోమవారం వెల్గటూర్ జెడ్పీ హై స్కూల్‌లో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఆరు జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో వెల్గటూర్ జట్టు విజేతగా నిలిచి ధర్మపురిలో జరిగే నియోజకవర్గ స్థాయి టోర్నీకి అర్హత సాధించింది. కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీశ్, సీనియర్ క్రీడాకారులు సురేశ్, సంతోష్, రాజశేఖర్, వికాస్, సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్: యువతను చైతన్య పరిచేందుకే పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలను నిర్వహించినట్లు సారంగాపూర్, బీర్‌పూర్ ఎస్సైలు గీత, రాజు అన్నారు. సోమవారం ఆయా మండల కేంద్రాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. యువత మాధక ద్రవ్యాల నిరోధంలో కీలకపాత్ర పోషించాలని కోరారు. అనంతరం మండలస్థాయి విజేతలకు బహుమతులు అందజేశారు.

మల్యాల: మండల కేంద్రంలోని మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి వాలీబాల్ క్రీడాకారులకు సోమవారం మత్తుపదార్థాలతో కలిగే దుష్పరిణామాలపై, వాటి నియంత్రణపై అవగాహన కల్పించారు. అనంతరం మల్యాల మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను మల్యాల సీఐ నీలం రవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సైలు నరేశ్‌కుమార్, సందీప్, కిరణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు

కోరుట్ల రూరల్: మండలంలోని గుమ్లాపూర్ వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో పట్టణ బ్రాహ్మణ ఆర్థికసంఘం ఆధ్వర్యంలో సోమవారం వన భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతి, ఇంటర్ అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందిన చిలుకమర్రి శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్థిక సంఘం అధ్యక్షుడు పాలెపు రామకృష్ణ శర్మ, చైర్మన్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ధర్మపురి: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బోరుబొంతల అనిల్‌కు చెందిన గేదె సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. గ్రామానికి చెందిన నలివెల్లి తిరుపతికి చెందిన భూమిలో మేతకు వెళ్లిన అక్కడ ఉన్న మినీ ట్రాన్స్‌ఫార్మర్‌కు ప్రమాదవశాత్తు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ రూ.90 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

ఉద్యోగ, వ్యాపార అవకాశాలపై అవగాహన

కోరుట్ల: పట్టణ శివారులోని పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ పశు సంబంధిత ఆహార తయారీ సంస్థ భారత విభాగ జాతీయ మేనేజర్ సంజీవ్ భరద్వాజ్, తెలుగు రాష్ట్రాల మేనేజర్ లక్ష్మణ్ ప్రైవేట్ రంగంలో వెటర్నరీ పట్టభద్రుల కోసం ఉన్న వివిధ ఉద్యోగాలు, వ్యాపార ఆవిష్కరణలు, అంతర్జాతీయ అవకాశాలపై కార్యక్రమంలో అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ దాసరి శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ సెల్ అధికారి రాధాకృష్ణ, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, పొలిటికల్ సైన్స్, కామర్స్, కంప్యూటర్ అప్లికేషన్ గెస్ట్ లెక్చరర్ పోస్టులకు ఈ నెల 24లోపు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకయ్య సోమవారం తెలిపారు. ఈ పోస్టులకు సంబంధిత సబ్జెకులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు యూజీసీ నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తుదారులకు 25న కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని ఆయన సూచించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

వెల్గటూర్: మండల ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ యూనియన్‌ను నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా బండమీది గోపి, ప్రధాన కార్యదర్శిగా పొరండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడుగా దాసరి హరీష్, సంయుక్త కార్యదర్శి పందిగిరి సత్తయ్య, కోశాధికారి బత్తిని భరత్, కార్యవర్గ సభ్యులుగా పాదం రవి, బోరె సంతోష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో తనకు అధ్యక్షుడిగా ఎన్నుకున్న యూనియన్ సభ్యులకు గోపి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ క్రైం డీఎస్పీగా వెంకటరమణ

జగిత్యాలక్రైం: జగిత్యాల సైబర్ క్రైమ్ డీఎస్పీగా వెంకటరమణ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సైబర్ క్రైం డీఎస్పీగా పనిచేసిన రంగారెడ్డిని రామగుండంకు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వెంకటరమణను ఇక్కడ నియమించారు.

హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

వెల్గటూర్: దళిత యువకుడు సల్లూరి మల్లేశ్‌ను హత్య చేసిన నిందితులను శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మల్లేశ్ కుటుంబాన్ని దళిత సంఘాల నిజ బృందం నాయకులు పరామర్శించారు. కేసును నీరుగార్చేందుకు ఫిర్యాదును బలహీనంగా రాయించారని ఆరోపించారు. హత్య జరిగి ఐదు రోజులు గడుస్తున్నా విచారణాధికారి డీఎస్పీ బాధితుల నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదని ఆరోపించారు. నాలుగేళ్లుగా మల్లేశ్, యువతి ప్రేమించుకుంటున్నారని, కేసును తప్పుదోవ పట్టించడానికి సాధారణ హత్యగా చూపించడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు మార్వాడి సుదర్శన్, ప్రమోద్ కుమార్, దివాకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన ఇనుగుర్తి కాంతయ్య (48) అనే వ్యక్తి సోమవారం ఉదయం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జాబితాపూర్‌కు చెందిన కాంతయ్య గత కొద్ది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో భార్య కూడా కాపురానికి రాకపోవడంతో తీవ్ర అనారోగ్య సమస్యలతో మద్యానికి బానిసయ్యాడు.

దీంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో దూలానికి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఇనుగుర్తి మణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు.

ఎన్నికల్లో లబ్ధికోసమే బీజేపీ పాదయాత్ర



మాట్లాడుతున్న జలపతిరెడ్డి

మల్లాపూర్: రైతులను మభ్యపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బీజేపీ నాయకులు పాదయాత్ర చేపట్టారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి అన్నారు. సోమవారం మల్లాపూర్‌లో మాట్లాడారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఎంపీగా గెలిపిస్తే సొంత నిధులతోనే షుగర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తానన్న ఎంపీ అర్వింద్‌ను చెరుకు రైతుల పక్షాన బీజేపీ నాయకులే ప్రశ్నించాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వర్ద సురేష్, వనసంరక్షణ సమితి చైర్మన్ సిరిపురం రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
జగిత్యాల: సంపత్ - 9676406002
ధర్మపురి: వెంకటేష్ - 8008019205
కోరుట్ల: సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899